# దక్షిణం వైపు వాటా

## శృంగార కథా మాలిక

**రఘురామయ్యకు కొడుకు మీద ఒళ్ళు మండిపోతోంది. వాడి డబ్బాశ తలచుకొంటే సిగ్గేస్తోంది. 'తన కొడుకేనా వీడు? అయితే తనలో కనబడే ఆ తృప్తీ, జీవితాన్ని ఆనందించే ఆ స్వభావం మచ్చుకైనా కనబడవేం?**

ఉద్యోగం చేసే అమ్మాయిని పెళ్ళి చేసుకున్నాడు. బాగుంది. చిట్టీల మీద చిట్టీలు కట్టి, కడుపు కట్టుకుని కూడ బెడుతున్నాడు. సరేలే, వాడి ఏడుపు వాడిది. కానీ తనమీద పడడమేం?

పల్లెటూళ్ళో స్వంత ఇంట్లో తమా, భార్య హాయిగా కాలక్షేపం చేస్తూంటే, 'పోన్లే, వాళ్ళ బతుకు వాళ్ళు బతుకుతున్నారు. మనమీద వచ్చి పడి తినడం లేదు' అని సంతోషించాడు కొడుకు ఇన్నాళ్ళూ. కానీ తమ ఊరి దగ్గర్లో పెట్రోలు పడడంతో ఆ పెట్రోలు కంపెనీ అధికారులు ఎంత అద్దెనా ఇచ్చి ఇల్లు తీసుకుంటారని తెలియగానే కొడుక్కి ఆశ పట్టుకుంది. 'సెప్టిక్ లెట్రిన్ ఉంది కాబట్టి మనింటికి మంచి అద్దె వస్తుంది. అది అద్దెకిచ్చేసి మా ఊరొచ్చి మాతోబాటు ఉండు, ఆ అద్దె నా చేతిలో పెట్టు' అని డైరెక్టుగా అనకుండా 'ఒక్కగానొక్క కొడుకుని, నా దగ్గర ఉండకుండా మీరెక్కడో విడిగా ఉండటం ఏమిటి?' అంటూ పాట మొదలుపెట్టాడు.

ఊళ్లో వాళ్ళకి వీడి మతలబులు ఏం తెలుస్తాయి? 'కొడుకు పిలుస్తూంటే వెళ్ళడానికేం?' అంటూ బోడి సలహాలొకటి. చివరికి పోరు భరించలేక ఇక్కడికి వచ్చిపడ్డాడు. వచ్చి చూస్తే ఏముంది? రెండున్నర గదుల వాటా. వీధి గది కొడుకూ, కోడళ్ళ పడగ్గది. మధ్య గది తనదీ, భార్యదీ. ఎందుకొచ్చిన జీవితం ఇది? ఏం బావుకొందామని అని బాధపడుతూండగానే పులిమీద పుట్రలా ఆనంద్‌గాడొకడు వచ్చిపడ్డాడు.

ఆనంద్ కోడలి తమ్ముడు. ఈ ఊళ్ళో గవర్నమెంట్ ఉద్యోగం వచ్చిందట. అక్కగారింట్లో పేయింగ్ గెస్ట్‌గా వచ్చి చేరాడు. తమ గదిలో వాడి పక్క కూడా. కొడుకూ, కోడళ్ళ బుద్ధి చూస్తే అసహ్యం వేస్తోంది. ఈ లక్కపిడత ఇంట్లో ముగ్గురు పేయింగు గెస్టులా? (పల్లెటూరి ఇంటిమీద అద్దె వీడి చేతిలో పోస్తున్నాడు కాబట్టి తమా, భార్య కూడా పేయింగు గెస్టుల కిందే లెక్క!)

ఆనంద్ బ్రహ్మచారి. కావాలంటే పెరట్లో పడుకోవచ్చు. కానీ పడుకోడు. ఉద్యోగానికి మంచిది కాదట. ఎప్పుడు చూసినా కసరత్తులు చేస్తూ పహిల్వాన్‌లా కండలు పెంచాడు. వాడి ఆరోగ్యానికి ఏం ముప్పొస్తుంది? తామిద్దర్నీ కాల్చుకుతినడానికి కాకపోతే.

అసలు తనకీ, భార్యకీ ప్రైవసీ పోయింది. ఓ వయసు రాగానే భార్యాభర్తలకి ఏకాంతం అక్కర్లేదనుకొంటారు కుర్రకారు. అందుకే ఇద్దరన్నదమ్ములుంటే ఒకడు తల్లినీ, మరొకడు తండ్రినీ విడివిడిగా పెట్టుకుని పోషిస్తామంటారు. అంటే వాళ్ళకి ఏవిధమైన తోడూ అక్కర్లేదనా వీళ్ళ భావం? తన భార్యకి మోకాళ్ళు వాస్తుంటాయి. తను మర్దన చెయ్యాలి. పక్కన ఆనంద్‌గాడు ఉంటే ఎలా రాయించుకోగలదు? తను మాత్రం? కడుపు ఉబ్బరించినప్పుడు కాపడం పెట్టించుకోగలడా?

సరే, ఈ రోగాల విషయం పక్కనబెట్టినా, చలేస్తే పక్కలో పెళ్ళాన్ని వేసుకుపడుకుంటే వెచ్చగా ఉండదూ? అంతేకాదు. తనకీ వయసులోనూ సెక్స్ అవసరం పోలేదు. భార్యకీ అంతే కాబోలు. పైకి తేలదు. చాలా లోతైన మనిషి, ఇది కావాలని అనదు. అంతా మనిష్టప్రకారమే మసలుకొంటూన్నట్టు ప్రవర్తిస్తుంది. తనకీ తరచుగా కాకపోయినా, ఎప్పుడో ఒకప్పుడు కావాలి కదా! 'ఇవాళ్టికి నీ రూమ్ ఇవ్వరా అబ్బాయ్' అని అడగాలా? రూమ్ ఇచ్చిన దాకా ఉండి కార్యం కాకపోతే? ఇవేమీ ఇన్‌స్టెంటు కాఫీ వ్యవహారాలు కావు. సవాలక్ష విషయాలు కలిసి రావాలి.

ఇవన్నీ కొడుక్కి తెలీవా? 'సెప్టెంబరు సెక్స్' అనేది ఒకటి ఉంటుందని తెలీదా? తెలియకపోయిన తెలియకపోవచ్చు. వాడూ, పెళ్ళామూ– ఎప్పుడూ చూసినా– జీతాలూ, డిడక్షన్లూ, ఇన్‌స్టాల్‌మెంట్లూ తప్ప ఏదీ మాట్లాడుకోగా తను వినలేదు. మళ్ళున్నా, మావ్యాలున్నా, మంచం మీద మనసుపడిన మనుషులుండాలన్నాడు ఓ కవి. వీడికి ఆ ధ్యాసే ఉన్నట్టుండదు. ఇవన్నీ సంపాదించి, ముసలివాడయ్యాక ఏం అనుభవిస్తాడు? వయసు తిరిగొస్తుందా? యవ్వనమంతా ఈ చికాకులతోనే గడిచిపోతోందే! మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే సరైన పాళ్ళలో శృంగారం కూడా వుండితీరాలి. అప్పుడు సంసారంలో ముప్పాతిక పోట్లాటలు తెల్లారేటప్పటికి మాయమవుతాయి.

తన ఊళ్ళో పడగ్గదిలో పందిరి మంచం గుర్తుకు తెచ్చుకోమను. ఓ వైపు మేనక, విశ్వామిత్ర బొమ్మ. మరొకవైపు, ఈశ్వరుణ్ణి కొలుస్తున్న గంధర్వకన్యలు. అది దేవుడి మీద భక్తి కొద్దీ పెట్టుకున్నట్టుగానూ ఉంటాయి. అప్సరసల ఒంపుసొంపులు రక్తి రగిలించేటట్టూ ఉంటాయి. అదీ మనవాళ్ళ తెలివితేటలంటే. వీడి బెడ్‌రూమ్ ఏముంది? పగలంతా వీధి గది. రాత్రి మడత మంచం వాలిస్తే పడగ్గది అయిపోతుందా?

ఇలాగ బతుకుతున్న వాడికి తన బాధ ఎలా అర్థమవుతుంది? పోరు పెట్టి పెద్ద ఇంటికి మార్పించినా, అక్కడా ఆనంద్‌గాడికీ తమకీ ఒకే రూమ్ కేటాయించడం ఖాయం. ఈ ఆనంద్‌గాడిని వదిలించుకోవాలి.

వాళ్ల అక్క అస్తమానం గొప్పగా చెబుతూంటుంది– వాళ్ళ తమ్ముడు బుద్ధిమంతుడనీ, అమ్మాయిలకేసి కన్నెత్తి చూడడనీ. అవును మరి, వాడి కండలు చూసి మురుసుకోడానికే వాడికి ఎక్కడి టైమూ సరిపోవడం లేదు. తక్కిన వాళ్ళ కండలెలా ఉన్నాయో ఎవ్వడు చూస్తాడు? ఈ ఋష్యశృంగుణ్ణి ఏదైనా వ్యవహారంలో ఇరికించి అల్లరిపాలు చేయిస్తే కోడలు వీణ్ణి తన్ని తగిలేస్తుంది. తమకి ప్రైవసీ దొరుకుతుంది. మరి వీడిని ప్రేమ వ్యవహారంలో దింపడం ఎలా?

కాంపౌండులో ఉన్నవాళ్ళందరినీ పరిశీలించగా పడమటి వైపు వాటాలో ఉన్న శ్రీలేఖ కంటికి నదురుగా అనిపించింది రఘురామయ్యకు. పద్దెనిమిదేళ్ళ పిల్ల. మంచి బందోబస్తుగా ఉంది. హుషారెక్కువే. అవకాశం కల్పిస్తే చాలన్నట్టుంది.

ఆనంద్‌ను దువ్వేడు– "ఊరికే ఒళ్ళు పెంచితే ఏం లాభమయ్యా? ఒళ్ళు ఎందుకనుకున్నావ్? 'ఆపోజిట్ సెక్స్'కి అప్పగించడానికే. నీ వయసులో నేను చేసిన గమ్మత్తులు నువ్వు ఊహించను కూడా ఊహించలేవు. నీమీద నాకెందుకోగానీ అభిమానం ఉందయ్యా అందుకే చెప్తున్నాను. మనలాణ్ణి, నేను మధ్యలో ఉంటాను గనుక ఎవరికీ అనుమానం రాదు. నువ్వో పట్టుపట్టి చూడు."

"ఆఫీసరయ్యే దాకా పెళ్ళి చేసుకోదలచుకోలేదండీ. ఎఫైర్స్‌లో చిక్కుకుంటే నా లక్ష్యం దెబ్బతింటుంది" అన్నాడు. అంటే ఇప్పట్లో పెళ్ళి చేసు


కుని తమని వదిలిపెట్టే ఉద్దేశ్యం లేదన్న మాట! "పెళ్ళి చేసుకోమని ఎవడేడ్చాడోయ్! అంతదాకా... కాస్త సరదాగా..."

"నా బాడీ బిల్డింగుకి ఏమీ అడ్డు రాదుకదా?"

"వెర్రివాడా! బాడీ ఇంకా పెరుగుతుందోయ్! పెళ్లాం అంటే తప్పనిసరి కనక వస్తుందేమో. ఇలా బయటివాళ్ళు మనల్ని వరించి వచ్చినప్పుడే తెలుస్తుంది మన ఆకర్షణ ఏపాటిదో! నిన్ను చూస్తే జావకారిపోతున్నావు..."

"అబ్బే, అదేం కాదండీ మావయ్యగారూ, కొత్త కదా, అంచాత... ఏం చెయ్యాలో చెప్పండి."

## 11వ కథ




"అలాగన్నావ్, బావుంది. మధ్యాహ్నం వాళ్ళిద్దరూ ఆఫీసుకెళతారు. మా ఆవిడేమో పెత్తనాలకి ఇరుగిల్లూ, పొరుగిల్లూ తిరుగుతూంటుంది. నేను శ్రీలేఖని పిలిచి టీవీలో హిందీ సీరియల్ చూసి తర్జుమా చేసి చెప్పమంటాను. వాళ్ళింట్లో టీవీ లేదుగా, తప్పకుండా వస్తుంది. ఇలా మూడు, నాలుగు రోజులయ్యేక నువ్వు ఆఫీసుకి పర్మిషన్ పెట్టి ఇంట్లో ఉండు. ఆ అమ్మాయి వచ్చాక 'నాకు

నిద్రొస్తోంది. నువ్వు సీరియల్ చూసి కథ చెప్పు అని నేను వీధి గదిలోకి వెళ్ళి పడుకుంటాను. నువ్వు పక్కన చేరి కబుర్లేసుకో. కథ దానంతట అదే సాగుతుంది."

నిజంగానే సాగింది. ఇరవై రోజులయ్యేసరికి ఆనంద్ శ్రీలేఖ పొట్టమీద చెయ్యేసేదాకా వచ్చింది. ఆ చెయ్యిని కిందకీ, పైకీ వెళ్ళనివ్వకుండా శ్రీలేఖ అడ్డుపడుతోంది. అడ్డుపెట్టడం మానేసే లోపునే తన పథకం అమల్లో పెట్టాలని రఘురామయ్య వెళ్ళి శ్రీలేఖ తల్లి చెవిలో వీళ్ళ విషయం ఊదేడు. కావాలంటే తక్షణం వచ్చి కళ్ళారా చూడమన్నాడు. ఆవిడ అక్కర్లేదంది.

"అదేం?" రఘురామయ్య తెల్లబోయాడు.

"వాళ్ళిద్దరూ చేరువై పెళ్ళి చేసుకుంటానంటే మాకంతకంటే కావాల్సిందేముంది. గవర్నమెంటు ఉద్యోగం చేసే కుర్రాడు దొరుకుతున్నాడు– కానీ కట్నం లేకుండా. వెళ్ళి వాళ్ళని హడలగొట్టడం ఎందుకు?" అంది ఆ జాణ.

"పెళ్ళి చేసుకుంటాడన్న గ్యారంటీ ఏమిటి? కులాంతరం కదా, ఆనంద్ వాళ్ళ పెద్దలు అడ్డు పడతారు. ఇతను వాళ్ళ మాట వింటే... మీ అమ్మాయి బతుకు..."

ఆవిడ కాస్సేపు ఆగింది. తర్వాత మెల్లిగా చెప్పింది. "బాబుగారూ, తమరు పెద్దవారు. లోకం చూసినవారు. తమకు తెలియన్దేముంది? మా అమ్మాయి తీరూ, చమత్కారం గమనించే ఉంటారు. అందిస్తే చాలు అల్లుకుపోతుంది. ఒక్కసారి అదేదో జరిగిపోతే చాలు. ఆ తర్వాత ఆనంద్ వాళ్ళ బాబు కాదు, బ్రహ్మదేవుడు దిగొచ్చినా మా అమ్మాయి చెయ్యి వదలదు. దాని పవర్ అలాటిది."

రఘురామయ్య ఇంటికొచ్చిపడ్డాడు. పథకం దెబ్బ తింది.

ఇక శ్రీలేఖను ఆనంద్ నుంచి దూరం చేసి ఇంకెవరికైనా తగిలించాలి.

ఓసారి శ్రీలేఖ ఎదురుగా ఆనంద్‌ని "ఏవోయ్, మా ఊరివాడే తన మేనకోడల్ని నీకిస్తానంటూ సంబంధం పట్టుకొచ్చేడు. నువ్వు మూడేళ్ళదాకా పెళ్ళి చేసుకోనంటున్నావని చెప్పా. నీ ఉద్దేశ్యం ఏమైనా మారిందా?" అన్నాడు.

ఆనంద్ తొట్రుపడుతూనే "ఆఫీసరు అవడానికి నాలుగేళ్ళు పడుతుంది. అప్పటిదాకా పెళ్ళి వాయిదానే" అన్నాడు.

శ్రీలేఖ అర్థం చేసుకున్నట్టు ఆనంద్‌ని గుచ్చి గుచ్చి చూసింది. ఆ తర్వాత 'ఈ హిందీ నాకేం అర్థం కావటం లేదు అంకుల్, ఉర్దూ పదాలు ఎక్కువున్నాయి' అంటూ రావడం మానేసింది.

రఘురామయ్య దృష్టి ఈసారి పక్క వాటా శేషమ్మ మీద పడింది. నలభై పైచిలుకు వయసుంటుంది. తెల్లగా, కాస్త పొట్టిగా, లావుగా, ఒంట్లో అన్ని భాగాలూ రావలసిన దానికంటె రెట్టింపు సైజులో ఉంటాయి. ముగ్గురు పిల్లలు. మొగుడు ఏదో ఆఫీసులో పనిచేస్తూంటాడు! పలకరించబోతే

**శేషమ్మ ముక్కాలి పీట మీద నుండి లేవడంతో ఆనంద్ కంగారు పడ్డాడు తనని చూసిందేమోనని చూడలేదు. సబ్బు పడిపోయినట్టుంది. లేచి వంగి వెతుకుతోంది. నాలుగు కాళ్ళ మీద పాకుతూ నలుమూలలా చూస్తోంది కూడా.**

కరిచేటట్టు ఉంటాడు. ఆవిడ అరుగుమీద కూచునేటప్పుడు కాళ్ళు ఎడంగా పెట్టే తీరూ, పెదవి కొరుకుతూ తలకాయ వంచి చూసే తీరూ చూస్తే కాస్త జులాయి మనిషిలా అనిపిస్తుంది. ఆనంద్ గురించి రెండు మూడుసార్లు తనను వాకబు చేసినప్పుడు కళ్ళలో కాముకత్వం కనబడింది. కానీ తాను అప్పుడది పట్టించుకోలేదు.

ఇప్పుడు అవసరం పడింది. ఆనంద్‌కీ, ఆవిడకీ ఎలాగైనా లింకు కుదిర్చేసి, ఆ విషయం ఆవిడ మొగుడికి ఫోన్ కొట్టి చెప్పేస్తే చాలు, వాడే నానా యాగీ చేస్తాడు. దెబ్బకి ఆనంద్ వెనక్కి తిరక్కుండా పారిపోతాడు.

ఆనంద్‌ని కదలేశాడు 'శేషమ్మని చూశావా?' అని...

"అబ్బే పెద్దావిడండి" అన్నాడు నోరు చప్పరించి.

"పెళ్ళయినదయ్యా. నిన్ను పెళ్ళాడమని వెంట బడదు. పెళ్ళి చేసుకోలేదని జంటకూడడం మానేయదు. అది చాలదూ?"

"అయినా ముగ్గురి పిల్లల తల్లి. అంత లావు మనిషితో ఏం బావుంటుందండి?"

'వెర్రివాడు. చెప్పి లాభంలేదు... చూపించాలి. అప్పుడే ముందుకురుకుతాడు' అనుకుని ఓ రోజు శేషమ్మ స్నానంచేసే సమయంలో ఆనంద్‌ని బాత్‌రూమ్ పక్కనే ఉన్న మామిడి చెట్టెక్కించాడు రఘురామయ్య.

బాత్‌రూమ్‌లో ముక్కాలిపీట మీద కూచుని స్నానం చేస్తున్న శేషమ్మ ఉలిక్కిపడింది, బాత్‌రూమ్ గోడ పక్కనే రఘురామయ్య గొంతు వినబడడంతో. "కాస్త ఇటు పక్కకు రా. కాయలు బాగున్నాయి. కొమ్మ దృఢంగానే ఉందిలే. జాగ్రత్తగా చూసుకుంటూరా" అంటున్నాడాయన.

తలెత్తి చూసింది. మామిడి చెట్టుమీద ఆనంద్, లుంగీ పైకి ఎగ్గట్టి, కాయలు అందుకోడానికి ప్రయత్నిస్తూ అప్రయత్నంగా బాత్‌రూమ్‌కేసి చూశాడు. 'ఈ వైపు కప్పలేదుగా. తను కంటబడే వుంటుంది. కుర్రవాడు. బెదిరిపోయి దిగిపోతాడేమో! తనని విశదంగా చూస్తే బాగుండును తన బాధ అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తాడు. అతని కాళ్ళను చూడాలని వున్నా, బలవంతంగా ఆ కోర్కె అణచుకోవాలి. తను అతన్ని గమనిస్తోందని తెలిస్తే అతను భయపడి చెట్టు దిగిపోతాడు. తన అందాలు చూపించే అవకాశం పోతుంది. అతన్ని పట్టించుకోనట్టే చెయ్యెత్తి చెంబుతో తలమీద నుంచి నీళ్ళు పోసుకుంటూంటేసరి, కళ్ళు మూసుకునుందికదాన్న ధైర్యంతో అతడే చూస్తుంటాడు. కళ్ళ మీద పడుతున్న నీళ్ళు అరచేత్తో తుడుచుకుంటున్నట్టు వేళ్ళ మధ్యలోంచి ఆనంద్‌ని చూసి నవ్వుకుంది. నిశ్చేష్టుడై ఉండిపోయాడు. నోరు తెరుచుకుపోయింది. 'తనింత అందగత్తె' అని ఇంతకుముందు అనుకోలేదేమో? కిందనున్న రఘురామయ్యగారు 'పేపరు వచ్చినట్టుంది. చూసొస్తా' అంటూ వెళ్ళిపోయారు కాబట్టి ఆనంద్‌ని గమనించేవారెవరూ లేరేమో! గమనించినా పట్టించుకునే స్థితిలో అతను లేడేమో!

తనకు పొట్టా అదీ కాస్త తక్కువగా ఉంటే బాగుండేది. ఆనంద్ చూపులు కిందకి దిగేసరికి పొట్టా, పొత్తికడుపూ ఎత్తుగా కనబడితే అతనికి ఇష్టం పోతుందేమో! ఈ శరీరంలో మగాణ్ణి రెచ్చగొట్టగలిగే వాటినే బాగా ప్రదర్శిస్తే సరి. అతని చూపు అక్కడి నుంచి తప్పకుండా చూస్తే సరి!'

శేషమ్మ ముక్కాలి పీటమీద నుండి లేవడంతో ఆనంద్ కంగారుపడ్డాడు తనని చూసిందేమోనని. చూడలేదు. సబ్బు పడిపోయినట్టుంది. లేచి వంగి వెతుకుతోంది. నాలుగు కాళ్ళమీద పాకుతూ నలుమూలలా చూస్తోంది కూడా. ముందుకీ వెనక్కీ వంగుతూండడంతో ఆమె బరువులు బాగా కనబడి పిచ్చెక్కిస్తున్నాయి. కింద నుంచి రఘురామయ్యగారు "కాయలు బరువుగా వున్నాయా?" అంటున్నారు కొంటెగా నవ్వుతూ. పట్టుబడిపోయినట్టు ఓ వెర్రినవ్వు నవ్వుతూ దిగివచ్చాడు. ఇంకా కాస్సేపు ఉంటే నూతి దగ్గర జనాలకి అనుమానం కూడా రావచ్చని భయంవేసి.

'మావయ్యగారూ, మీరు చెప్పిన మాట కొట్టేయడానికి లేదు. శేషమ్మ భలేగా ఉంది" అన్నాడు ఆనంద్ ఇంట్లోకి వెళ్ళాక.

"మరి నువ్వు ఆవిడకి భలేగా ఉన్నావో, లేదో! అసలు నిన్ను చూసిందో లేదో.''

"అది తెలుసుకోడానికే రేపు ఓ పని చేస్తాను చూడండి."

మర్నాడు ఆనంద్ యథాప్రకారం చెట్టెక్కాడు. శేషమ్మ స్నానం చేయడానికిగాను బట్టలన్నీ విప్పి నిలబడి, బక్కెట్లో నీళ్ళు వేడిగా ఉన్నాయో లేదో చూస్తోంది. ఆనంద్ జేబులోంచి సబ్బు తీసి బకెట్లో పడేటట్లు విసిరాడు. శేషమ్మ తల పైకెత్తి చూసింది. ఆనంద్ బెదిరాడు ఆవిడ ముఖం చూసి. నెమ్మదిగా నీట్లోంచి సబ్బు బయటికి తీసింది. బయటికి విసిరేస్తుందేమోనని నెర్వస్‌గా చూస్తున్నాడు ఆనంద్.

ఆమె ఆ సబ్బు చేత్తో పట్టుకుని, వాసన చూసి అతను కూడా ఎదురుచూడని విధంగా దానితో నురుగు రప్పించి అతనికిచ్చిన ఫ్లైయింగ్ కిస్‌తో ఆ నురుగును ఎగరగొట్టింది.

ఆ రోజు రాత్రి ఎనిమిది గంటలకు ఆ బాత్ రూమ్‌లో ఆనందే స్వయంగా ఆమె ఒంటికి సబ్బు పట్టించాడు. బయట రఘురామయ్య కాపలా ఉన్నాడు.

పదిహేను రోజులు పోయేసరికి శేషమ్మ మొగుడి ఆఫీసుకి ఫోన్ చేయగలిగేడు. "నేనొక శ్రేయోభిలాషిని కాబట్టి చెప్తున్నాను. తక్షణం మీ ఇంటికి వెళ్ళి చూస్తే మీ భార్య నిజస్వరూపం తెలుస్తుంది" అంటూ. ఆవేళ ఆనంద్ సెలవుపెట్టి శేషమ్మతో కులుకుతున్నాడు. తమ రెండు వాటాల మధ్య తలుపుద్వారా అతన్ని శేషమ్మ వాటాలోకి పంపి, తానివతల కాపలా కాస్తానని చెప్పి, ఫోన్ చేసి వచ్చి కూచున్నాడు రఘురామయ్య. శేషమ్మ మొగుడి జాడే లేదు. ఏమయ్యిందో తెలియలేదు.


మళ్ళీ నాలుగు రోజుల్లో ప్రోగ్రామ్ పెట్టుకోమన్నాడు ఆనంద్‌ని. "ఇన్ని లీవులెక్కడ వస్తాయండి? శేషమ్మని చూస్తే రోజూ రమ్మంటోంది" అంటూ చికాకు పడ్డాడు ఆనంద్.

"బావుందయ్యోయ్, పోనీకదాని సాయం చెయ్యబోతే నా మీదే విసుక్కుంటున్నావే! అవసరం, ఆనందం నీవి. నాదేముంది మధ్యన?"

"సారీ మావయ్యగారూ మిమ్మల్ని అనటం లేదు. అస్తమానూ కావాలంటే ఎలా కుదురుతుంది? ఉద్యోగం కదా. శేషమ్మ అర్థం చేసుకోవటం లేదు. అదీ నా బాధ. పోనీ ఆఫీసుకెళ్ళి రెండు గంటల తర్వాత పర్మిషన్ పెట్టి వచ్చేస్తా."

రఘురామయ్య టంచన్‌గా రెండున్నరకి మళ్ళీ ఫోన్ చేశాడు. శేషమ్మ మొగుడు ఈసారి స్పష్టంగా చెప్పేశాడు.

"మీరెవరో కానీ, ఇలా పద్దాకా ఫోన్ చేస్తూ ఉంటే మా ఆపరేటర్లు ఎప్పుడో ఓసారి వింటారు కూడా. అందుకే చెప్తున్నా, మా ఆవిడ గురించి నాకేమీ వర్రీ లేదు. దాన్ని సంబాళించుకోలేక చస్తూండేవాణ్ణి. ఈ మధ్య కాస్త సతాయింపు తగ్గింది. అవతలి వాడికి థాంక్స్ చెప్పాలి. వేవేలా తిరిగినా మా ఆవిడ ఇన్నాళ్ళూ ఏమీ అనలేదు. ఇప్పుడు ఈ సంగతెత్తితే ఆవిడ అవన్నీ తిరగదోడుతుంది. నాకు లేని బాధ నీకెందుకయ్యా? నోర్మూసుకుని ఫోన్




పెట్టేయక..."

రఘురామయ్య హతాశుడైపోయాడు. తన ప్లాను ఎదురు తిరిగింది. ఆనంద్‌గాడు శేషమ్మని మరిగాడంటే రేపు ఇంకో మంచి ఉద్యోగం వచ్చినా వదులుకుని ఇక్కడే ఉండిపోతాడు. తన సమస్య తీరదు. ఏం చేయాలి?

ఇరవై రోజుల తర్వాత సోమవారం మధ్యాహ్నం ఆనంద కాసారంలో ఈదులాడుతున్నాడు. శేషమ్మ అతన్ని నిశ్శేషం చేయాలని చూస్తోంది. పెరట్లో మనుషులు అటూ ఇటూ తిరుగుతున్నట్టు అలికిడి అయింది. రఘురామయ్యగారి వాటాలోంచి మాటలు వినబడుతున్నాయి.

ఆనంద్ ఓ క్షణం ఆగిపోయాడు. "ఏదో హడావిడి అవుతున్నట్టుంది. లేచి బట్టలేసుకుని మా వాటాలోకి వెళ్ళిపోతాను" అన్నాడు.

శేషమ్మ ఒప్పుకోలేదు. "ఎందుకూ? ముసలాయన కాపలాగా ఉన్నాడుగా. ఆయన ఏదో సర్దిచెప్పి పంపివేస్తాడులే. నువ్వు కానీ" అంది.

"పోనీ వాటాల మధ్య తలుపు గడియవేసి వస్తాను" అంటూ లేవబోయాడు.

"అబ్బ మూడ్ చెడగొట్టకు. వెధవ సందేహాలూ నువ్వూ. మధ్యలో ఆపితే అందరికంటే ముందు నేను గోలచేస్తా" అని నవ్వుతూ అదుముకుని పురికొల్పింది, ఆనంద్‌ని ఇంకేమాత్రం ఆలోచించనివ్వకుండా.



అంతలో మధ్య తలుపు భళ్ళున తెరుచుకుంది. "రఘురామయ్యగారు కళ్ళు తిరిగి పెరట్లో పడిపోయారు. మీ దగ్గర స్మెల్లింగు సాల్ట్స్..." అంటూ చెప్పబోతున్న శ్రీలేఖ కళ్ళు వారిద్దరి నగ్న శరీరాల మీదా అతుక్కుపోయాయి. ఆమె వెనక ఇంకా ఆరుగురు పెద్దవాళ్ళు, ఇద్దరు పిల్లలూ కూడా ఉన్నారు.

* * *

'ఇంత గోల జరిగేక నిన్ను ఇంట్లో ఉంచుకోలేనురా' అంటూ కోడలు ఆనంద్‌ని పంపేసిన రోజు రాత్రి రఘురామయ్య భార్యను దగ్గిరగా తీసుకుని ముద్దాడాడు. 'సీతమ్మ గారు రమ్మంటే వాళ్ళ వియ్యాలారింటికి వెళ్లాను. మీరు కళ్ళు తిరిగిపడినప్పుడు దగ్గరలేకపోయాను' అని భార్య కన్నీళ్ళు పెట్టుకుంటే రఘురామయ్య ఆమెనోదార్చడానికి అసలు విషయం చెప్పాల్సి వచ్చింది.

"ఆనంద్‌గాడి వ్యవహారం బయటపెట్టాలంటే శ్రీలేఖే దానికి తగిన మనిషి అనిపించింది. 'అసలు నిన్ను పెళ్ళాడేవాడే. ఆ శేషమ్మ అతని వల్లో వేసుకుంది. దాన్ని అందరిముందు రచ్చకెక్కించి కసితీర్చుకో' అని చెప్పా. మధ్యాహ్నం ఆనంద్‌ని శేషమ్మ గదిలోకి పంపి నేను పెరట్లోకి వచ్చి కళ్ళు తిరిగినట్టు నటించాను. ఆ అమ్మాయి నాకోసం అన్నట్టుగా నలుగుర్నీ పోగేసుకుని తీసుకెళ్ళి అందరి ఎదటా మధ్య తలుపు తీసేసింది. స్మెల్లింగు సాల్టు కోసమే అయితే వంటింటి గుమ్మం నుంచే తలుపు తట్టవచ్చుగా."

"తన విషయం బయటపడగానే మీ ప్రోద్బలమే అని ఆనంద్ అందరికీ చెబితే?"

"...నీ బుద్ధి ఏమయిందని అందరూ గడ్డిపెట్టరూ? పైగా నాకు 'మోటివ్' ఏముంది?' అనుకుంటారు. ముసలాడు కూడా పక్కలో పెళ్ళాం ఉండాలనుకుంటాడని ఎవరికీ 'తట్టదుకదా!" అంటూ భార్యను పొదువుకున్నాడు రఘురామయ్య.

ఇదీ రఘురామయ్య కథ. అర్నెల్ల తర్వాత తిరిగొచ్చేసరికి రూప కనబడింది.